# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 06 ఆగస్టు 2023


## శ్రీసంజీవరాయస్వామిని దర్శించుకున్న అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్



రాజుపాళెం, ఆగష్టు05, ప్రభాతవార్త.

మండల పరిదిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీసంజీవరాయ స్వామిని శనివారం మంగళగిరి అసిస్టంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆప్ పోలీసు రవీంద్రబాబు దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయమర్యాదలతో వేదపండితులు ధర్మకర్త మండలి ఆద్వర్యంలో ఆయనకు స్వాగతం పలికారు.రవీంద్రబాబు దంపతులను వేదపండితులు పట్టువస్త్రాలు, పూలమాలతో సత్కరించి అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బలరామిరెడ్డి,సీనియర్ అసిస్టంట్ రామ్మోహన్ తదితరలు పాల్గొన్నారు.

## రాజధానిలో జరిగే స్వాతంత్ర్యోత్సవ వేడుకలకు రాజంపేట ఎన్‌సిసి బాలిక ఎంపిక



రాజంపేట అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఈనెల 15న రాష్ట్ర రాజధానిలో జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సిసి విద్యార్థిని వై.వెంకటసుబ్బమ్మ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి.పురుషోత్తం తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅథితిగా జరిగే స్వాతంత్ర్య దినోత్సవ పెరేడ్‌లో వెంకటసుబ్బమ్మ పాల్గొనేందుకు ఎంపికైంది. ఈ మేరకు శనివారం వెంకటసుబ్బమ్మను ఎన్‌సిసి అధికారి, ఫిజికల్ డైరెక్టర్ మేజర్ విజయభాస్కర్, లైబ్రరి సైన్సు లెక్చరర్ శివపార్వతిలు అభినందించారు. ఎన్‌సిసి విద్యార్థిని ఎంపికయ్యేలా అవకాశం ఇచ్చిన 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్‌కు రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు సిద్దమా..

### అలజడులు సృష్టించేందుకు చంద్రబాబు వ్యూహం - చంద్రబాబుపై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్

### ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, ద్వారకనాధరెడ్డి, నవాజ్‌బాష

కురబలకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

రాష్ట్రంలోనే ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు తమ పార్టీ తరపున వైసిపి ఎమ్మెల్యేలు సిద్దంగా ఉన్నారని చంద్రబాబు సిద్దమేనా అంటూ ఎమ్మెల్యేలు గండికోట శ్రీకాంత్‌రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, నవాజ్‌బాషా, చింతల రామచంద్రారెడ్డిలు సవాల్ విసిరారు. శనివారం వారు అంగళ్ళు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టుల సందర్శన పేరిట పేపర్ ప్రెజెంటేషన్ ప్రకటించి అలా కాకుండా తంబళ్ళపల్లె, పుంగనూరులో అలజడులు సృష్టించేందుకు వ్యూహం పన్ని అంగళ్ళు, పుంగనూరులో సంఘటనలకు చంద్రబాబు కారణమని వారు ఆరోపించారు. చంద్రబాబునాయుడు నిర్ణయిత సమయానికి వెళ్ళకుండా రౌడీలను పోగు చేసుకొని అంగళ్ళులో అలజడులు సృష్టించి పుంగనూరు రూట్‌మ్యాప్ ప్రకటించిన విధంగా పర్యటించకుండా అక్కడ అల్లర్లు సృష్టించి పోలీసులు, ప్రజలకు సుమారు 90మందికి గాయాలు అయ్యాయన్నారు. పోలీసు వాహనాలకు నిప్పుపెట్టి దారుణానికి ఆపార్టీ కార్యకర్తలు పాల్పడ్డారన్నారు. అందుకు చంద్రబాబునాయుడును ఏ-1 ముద్దాయిగా చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని పోలీసులను డిమాండ్ చేశారు. గాయపడిన వారికి రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. తంబళ్ళపల్లె, రాయచోటి, పుంగనూరు, మదనపల్లెలకు గండికోట నుంచి సాగు, తాగునీరు శాశ్విత పరిష్కారం కోసం ముదివేడు, అవులపల్లె, పెద్దపల్లె రిజర్వాయర్‌ల నిర్మాణాలను సాగనీయకుండా సుప్రీంకోర్టుకు వెళ్ళి పనులు ఆపివేయించారన్నారు. ప్రజాదరణ లేక మ్యాన్‌ప్యాక్టరింగ్ స్కిల్స్‌ను, ఎల్లోమీడియాను అడ్డుపెట్టుకొని జిమ్ముక్కులు చేసి గతంలో అధికారంలోకి వచ్చారన్నారు. ఇప్పుడు కూడా అదే విధంగా అధికారంలోకి రావాలని కుతంత్రాలు పన్నుతున్నారని ఆరోపించారు. సొంతంగా పోటీకి నిలబడలేక ఇతర పార్టీలపై ఆధారపడాల్సి వస్తోందని భావించి ఇలాంటి అలజడులకు చంద్రబాబు శ్రీకారం చుట్టారని అన్నారు. జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబానికి ఉన్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 14సంవత్సరాలు సిఎంగా ఉన్న చంద్రబాబు ప్రాజెక్టుల రూపకల్పన చేయలేక వాటి స్థితిగతులను తెలుసుకోలేక బహిరంగంగా చెప్పే ధైర్యంలేదని వారు ఎద్దేవా చేశారు. పవన్‌కళ్యాణ్ ఇటీవల వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు మాజీ మంత్రి నారాయణ మరదలు ఘటనలపై ప్రజల దృష్టి మళ్ళించేందుకు చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల పేరిట డ్రామాలాడుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రణాళిక బద్దంగా చంద్రబాబు వ్యవహరించలేక రెచ్చగొట్టే ప్రసంగాలు వల్లే కార్యకర్తలు రెచ్చిపోయి దాడులకు పాల్పడడంతో ప్రజలు, పోలీసులకు గాయాలైనా వారిని పరామర్శించకపోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు జింకా చలపతి, బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, దస్తగిరిసాబ్, డిఆర్.ఉమాపతిరెడ్డి, సోమిరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

## గాయపడ్డ కార్యకర్తను పరామర్శించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



అర్జున్‌రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

కురబలకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

అంగళ్ళు ఘటనలో గాయపడ్డ వైసిపి కార్యకర్త, సోషల్ మీడియా కన్వీనర్ అర్జున్‌రెడ్డిని శనివారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. అంగళ్ళులోని అర్జున్‌రెడ్డి స్వగృహానికి మంత్రిపెద్దిరెడ్డి వెళ్ళి జరిగిన ఘటనపై విచారించారు. ఆరోగ్య సమాచారంపై ఆరా తీశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, ముత్రా దామోదర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### సీనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాసులు నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న సివిల్ జడ్జి శ్రీనివాసులు నాయక్

పీలేరు, ఆగస్టు5 ప్రభాతవార్తః

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం అని పీలేరు సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసులునాయక్ అన్నారు. శనివారం స్థానిక చిత్తూరు మార్గంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో ఏర్పాటుచేసిన న్యాయసేవా సదస్సులో జడ్జి మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ఫోక్సో యాక్టు, చైల్డ్‌అబ్యూజ్, సెక్సువల్ అఫెన్సు, 1983 లీగల్ అథారిటీ , సీనియర్ సిటిజెన్సు, మీడియేషన్, లోక్ అదాలత్, హిందూ వివాహ వ్యవస్థ, కుటుంబ వ్యవస్థ, పోలీసు వ్యవస్థ, న్యాయవ్యవస్థ, ఎఫ్ఐఆర్ ఎడ్యుకేషన్ రైట్సు తదితర అంశాలపై వివరించారు. కొంతమంది విద్యార్థులు తెలిసి తెలియని వయసులో పదవతరగతి పూర్తిచేసే లోపల ఆకర్షణకు లోనై బాల్య వివాహాలు చేసుకునే వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. బాలికలు కొంతమంది మోసగాళ్లు చెప్పే మాయమాటలకు లొంగి హ్యూమన్ ట్రాక్‌లో పడకూడదని హితవు పలికారు. పై కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. బేబీ కరుణ, టీజీటీలు ఎస్.మాధవి, జయశ్రీ, శిరిన్, రమణమ్మ, నిరంజని, ఫిజికల్ డైరెక్టర్ అంజలిదేవి, క్రాఫ్టు టీచర్ డి.అనురాధ,హెల్త్ సూపర్‌వైజర్ ప్రమీళ, జూనియర్ లెక్చరర్ శివలక్ష్మి, విద్యార్తులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వాలంటీర్ ఆత్మహత్య

III లో

## కడప - రేణిగుంట రేణిగుంట జాతీయ రహదారి పనులకు శ్రీకారం

### 2254 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే



రాయచోటి రహదారిలో క్రాసింగ్ కానున్న 716 జాతీయ రహదారి



బ్రాహ్మణపల్లె వద్ద ప్రారంభమైన జాతీయ రహదారి పనులు

రాజంపేట అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

కేంద్ర జాతీయ రహదారుల సాధికార సంస్థ ఎట్టకేలకు కడప - రేణిగుంట జాతీయ రహదారి 716 నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం పనులను కైవసం చేసుకున్న విజయవాడకు చెందిన లక్ష్మీఇన్‌ఫ్రా సంస్థ ప్రతినిధులు శనివారం రాజంపేట - రాయచోటి మార్గంలో కూచివారిల్లె - బ్రాహ్మణపల్లె ప్రాంతంలో క్రాసింగ్ కానున్న రోడ్డుకిరువైపులా జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టారు. స్థానికులు ఇంకా నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ పెండింగ్‌లో ఉన్న విషయాన్ని అక్కడ ప్రస్తావించగా భూసేకరణ అధికారి ఖాతాలో నిధులు జమ చేశారని, కోర్టులో ఉన్న భూముల్లో తప్ప పనులు చేసుకుంటూ పోతామని వ్యాఖ్యానించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ రెండు పంచాయతిల్లో చాలా చోట్ల ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ రేటుకు అంగీకరించకుండా పలువురు రైతులు, వ్యాపారులు అధికారులకు బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వలేదు. ఇప్పటికే ఈ జాతీయ రహదారి వెళుతున్న రోడ్డులో పెద్దఎత్తున లేఅవుట్‌లు వేసి ప్రభుత్వానికి కన్వర్షన్ సొమ్మును కూడా చెల్లించి ఉన్నారు. దీంతో మార్కెట్ విలువ ప్రకారం భూములు కోల్పోతున్న తమకు నష్టపరిహారం చెల్లించాలని స్థానికులు కోర్టును ఆశ్రయించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తమకు పరిహారం చెల్లించకుండా తమ భూముల్లో పనులు ఎలా చేపడతారని రైతులు ఎన్‌హెచ్‌ఎ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం అప్పగించిన మేరకు పనులు చేసుకుంటూ వెళ్లేందుకు గుత్తేదారు సంస్థ సిద్ధమై భారీ యంత్రాలను జంగిల్ క్లియరెన్స్ చేసేందుకు రంగంలోకి దింపింది. ఈ జాతీయ రహదారి పనులను 2254.43 కోట్ల వ్యయంతో లక్ష్మీఇన్‌ఫ్రా సంస్థ టెండర్లను కైవసం చేసుకుంది. కడప నగరంలోని జెఎన్ఎ సర్కిల్ నుంచి రేణిగుంట వరకు దాదాపు 60 శాతం పైబడి రోడ్డును రైల్వేట్రాక్ ఆవలవైపు ఉన్న పొలాలు, అడవికి సమీపంలో నిర్మించనున్నారు. ఈ పనులను 2 రీచ్‌లుగా విభజించారు. జనవరిలో టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. కడప నుంచి చిన్నఓరంపాడు వరకు 64.2 కిలోమీటర్ల దూరం రహదారిని 1245.66 కోట్ల వ్యయంతో టెండర్లు పిలవగా లక్ష్మీఇన్‌ఫ్రా సంస్థ 222.11 కోట్ల అంచనా వ్యయంతో బిడ్ కైవసం చేసుకుంది. 2వ రీచ్‌ను చిన్నఓరంపాడు నుంచి రేణిగుంట వరకు 57.7 కిలోమీటర్ల రహదారిని 1053.39 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలవగా లక్ష్మీ ఇన్‌ఫ్రాస సంస్థ 1032.32 కోట్ల వ్యయంతో బిడ్ దాఖలు చేసి పనులు చేజిక్కించుకొంది. కేవలం 0.02 తక్కువ శాతానికి లక్ష్మీఇన్‌ఫ్రా సంస్థ 2 రీచ్‌లను కైవసం చేసుకుంది. ఈ జాతీయ రహదారి నిర్మాణంలో చెయ్యేరునదిపై భారీ వంతెన నిర్మించనున్నారు. శెట్టిగుంట వద్ద 2.5 కిలోమీటర్లు, మామండూరు నుంచి 2.3 కిలోమీటర్లు, రేణిగుంట వద్ద 3.2 కిలోమీటర్లు బైపాస్‌రోడ్డును నిర్మించనున్నారు. రెండు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలను కూడా నిర్మించనున్నారు. 92 సర్వీసు రోడ్లను ఏర్పాటు చేస్తారు. 43 అండర్ పాస్‌లు నిర్మిస్తారు. 75 కిలోమీటర్ల రహదారి అటవీ ప్రాంతంలోనే నిర్మాణం జరగనుంది. ఏది ఏమైనా కడప - రేణిగుంట జాతీయ రహదారి నిర్మాణం పనులు లాంచనంగా ప్రారంభించడంపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

## పనిచేయని అధికారులు వేరేచోటికి వెళ్లండి

### మండల సర్వసభ్యసమావేశంలో ఎమ్మెల్యే ఆగ్రహం



నందలూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

నందలూరు మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఎంపిడిఒ సౌభాగ్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ 3 నెలల ముందు మండలంలో జరిగిన గడప గడపకు కార క్రమంలో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని, అటువంటి అధికారులు తమకు అవసరంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేయడం చేతకాకపోతే వేరేచోటికి వెళ్లిపోవాలని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఫిర్యాదులను ఎప్పటికప్పుడు అధికారులు చక్కబెడుతున్నారని, నందలూరు మండలంలో ఉన్న అధికారులు ఎందుకు పనిచేయలేకపోతున్నారో అర్థం కావడంలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, నేను వాటిని పరిష్కరించేందుకు ముందుంటానని అధికారులకు తెలిపారు. ఓబులవారిపల్లె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడినవారికి చెక్కులను అందజేశారు. అనంతరం ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పంచాయతిలో సచివాలయాలు ఏర్పాటు చేశామని, సచివాలయానికి అనుబంధంగా ఆరోగ్య కేంద్రం కూడా ఉందని అందులో రాత్రిపూట నర్సులు ఉండడం లేదని, గ్రామాల్లో ఏదైనా సమస్యలు వస్తే ప్రజలు వైద్యం కోసం బయటకు ఊర్లకు పరుగులు తీయాలని మండల వైద్యాధికారి చంద్రశేఖర్‌రడ్డిని ప్రశ్నించారు. దీనిపై వైద్యులు తమ ఎఎన్ఎంలతో మాట్లాడి రాత్రి పూట ఆరోగ్య ఉపకేంద్రాల్లో బస చేసేవిధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు వైఎస్ సత్యానందం, డిప్యూటి తహశిల్దారు మోహన్‌కృష్ణ, జడ్‌పిటిసి గండికోట ఉషాసుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నయనపల్లె అనుదీప్, కోఆప్షన్ సభ్యులు కరిముల్లాఖాన్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండలంలోని అన్నిశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధి వైసిపితోనే సాధ్యం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే అది వైసిపి తోనే సాధ్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శనివారం గోపవరం పంచాయతీ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వ నిధుల 83 లక్షల అంచనా వ్యయంతో ఆర్ అండ్ బి వసతి గృహం నుండి మల్లెలమ్మ గుడి వరకు కాలువలు రోడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలకు అసౌకర్యంగా ఉన్న రోడ్డు కాలువలను నిర్మించడం సంతోషకరమన్నారు. ఈ నిర్మాణంతో భగత్ సింగ్ కాలనీ ఐదు వీధుల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. నేరుగా కాల్వకు చేరుకుంటాయని తెలిపారు. దీనివల్ల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 14 ఏళ్ల టిడిపి పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టని టిడిపి వైసిపిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి అధికారంలో ఉండగా లక్షల సమస్యలను తమపై భారన్నారు ఈ ఐదేళ్ల వైసిపి పాలనలో 70% అభివృద్ధి పనులు పూర్తి చేశామని మిగిలిన 30% తిరిగి అధికారంలోకి పూర్తి చేస్తామని ప్రజలు అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. కేవలం టిడిపి నాయకులు తమ ఉనికి కోసమే విమర్శలు చేయడాన్ని ఆయ న తప్పుపట్టారు. ప్రొద్దుటూరులో 30 ఏళ్లుగా జరగని అభివృద్ధి వైసీపీ పాలనలో జరుగుతుందన్నారు. మున్సిపల్ పరిధిలో చేయవలసిన మౌలిక వసతులు పనులను టిడిపి అధికారంలో ఉండగా ఎందుకు చేపట్టలేదో స్పష్టం చేయాలన్నారు. టిడిపి పాలనలో చేసిన వాగ్దానాలను అమలు చేయక ప్రజలను టిడిపి మోసం చేస్తే వైసిపి ఇచ్చిన హామీలను తూచా తప్పక అమలు చేసిందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఏ పార్టీ అభివృద్ధి చేస్తుందో ప్రజలకు తెలుసని ఇకనైనా సద్విమర్శలు చేయాలని టిడిపి నాయకులకు హితవు పలికారు. ఈ సమావేశంలో రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి గోపవరం సర్పంచ్ గద్దె మోష ఉపసర్పంచ్ బీరం రాఘవేంద్ర రెడ్డి వైసీపీ నాయకులు గంజికుంట శివారెడ్డి ఎంపీటీసీలు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ.. ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ తాహసీల్దార్, ఆర్.ఐ.

రాయచోటి, ఆగస్టు 5 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మౌళి కిరణ్‌కి ప్రభంజన్ రెడ్డి నుండి 40వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా కడప జిల్లా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తిరుపతి అడిషనల్ ఎస్పీ దేవి ప్రసాద్ తెలిపారు. విచారణలో లంచం తీసుకోవడంలో తాహసీల్దారు రవి ప్రమేయం ఉందని తెలిసి తహసీల్దాను అదుపులోకి తీసుకున్నారు. సుండుపల్లి మండలం ఎర్రమనేని పాలెం బాగంపల్లె గ్రామ పంచాయతీలలో ఎకరా 42 సెంట్లు భూమి గత నెల 12వ తేదీన మోటేషన్‌కు ప్రభంజన్ రెడ్డి తండ్రి దరఖాస్తు చేశారు. మోటేషన్ చేయడానికి తహసీల్దార్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సకాలంలో పనిచేయడానికి డబ్బులు డిమాండ్ చేశారు. రైతు కుమారుడు ప్రభంజన్ రెడ్డి ఈ నెల రెండవ తేదీ ప్రభుత్వ అవినీతి నిరోధక శాఖ ప్రవేశపెట్టిన 14400కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దారుడు శనివారం సుండుపల్లె తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక ్టర్‌కు రూ.40000 లంచం ఇస్తుండగా కడప జిల్లా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకు న్నారు. అయితే అక్కడ లంచం భాధ భరించలేక అతడే ఏసీబీ అధి కారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులకు తాహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఇద్దరు చిక్కి అరెస్టు అయ్యారు.





ఏసీబీ అధికారులకు చిక్కిన తహసీల్దార్, వర్క్ఇన్‌స్పెక్టర్, వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ అధికారులు

లంచం ఇవ్వ డం ఇష్టం లేక రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. తాహసీ ల్దార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు జరుగుతున్నాయన్న సమాచా రం మండలంతా వ్యాపించింది.

### లంచాలు అడిగితే ఏసీబీకి ఫిర్యాదు చేయండి

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులలు లంచాలు అడిగితే ప్రజలు ఏసీబీ అధికారులకు 14400కు ఫోన్ చేసి ఆర్జీతో ఫిర్యాదు చేయాలని ఏసీబీ అడిసనల్ ఎస్పీ దేవి ప్రసాద్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయం, విద్యుత్ కార్యాలయం, సబ్ రిజిస్టర్ ఆఫీసు, తహసీల్దారు కార్యాలయాలు పోలీసు స్టేషన్, వాలెంటర్ సచివాలయ ఉద్యోగులు, హాస్పిటల్స్ 108, 104 సర్వీసులైన ఎవరైనా, ఎక్కడైనా లంచం అడిగితే ఫిర్యాదు చేయాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు కుటుంబ సభ్యులతో కూడిన సర్టిఫికెట్, జనన మరణ ధృవీకరణ పత్రం కులం ఆదాయం ఇలా అనేక సర్వీసులకు సంబంధించిన కార్యాలయాల్లో లంచం అడిగితే తమకు ఫిర్యాదు చేయాలన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. జవహర్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :

ప్రాధాన్యత రంగాలకు సంబంధించి అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, హ్యాండ్లూమ్ డే, స్వమిత్వ, వ్యవసాయ అనుబంధ, జగనన్న సురక్ష, జేకేసి, "ఆడుదాం ఆంధ్రా" తదితర అంశాలపై.. అన్ని జిల్లాల కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ వి.విజయ్ రామ రాజుతో పాటు జేసీ గణేష్ కుమార్ పాల్గొన్నారు. సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం సంబంధిత శా ఖల జిల్లా అధికారులతో కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. జిల్లాను అన్ని అంశాలలో ముందంజలో నిలిపేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే క్షేత్రస్థాయిలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలో జరుగుతున్న ప్రాధాన్యత భవన నిర్మాణ పనుల్లో పురోగతి కనిపిం చేలా పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్వాడి, వైయస్సార్ క్లినిక్‌లు, తదితర ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణాలపై దృష్టిని సారించి వెంటనే పనులు పూర్తి చేసి ఆయా శాఖలకు అప్ప గించాలని పంచాయతీ రాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నాడు- నేడులో భాగంగా జరుగుతున్న పనులను నిర్దేశిత లక్ష్యంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయమై మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఇంజ నీరింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమావేశం నిర్వహించి సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సం బందిత అధికారులకు సూచించారు.

## ఇంటి అద్దె చెల్లించలేదని బయటకు గెంటేశారు

### బాధితురాలు ఆరోపణ

**మదనపల్లెక్రైం, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

ఇంటి అద్దె చెల్లించలేదని తనను బయటకు గెంటేసి, తన వస్తువులనడు దాచేశారంటూ బాధిత మహిళ లలితారెడ్డి ఆరోపించింది. శనివారం ఆమె ప్రెస్‌క్లబ్ లో విలేకర్లతో మాట్లాడుతూ గత 10ఏళ్లగా తాను ప్రశాంత్‌నగర్‌లోని సుధాకర్ రెడ్డి ఇంట్లో అద్దెకు వున్నానన్నారు. రెండేళ్లగా తాను వున్న ఇంటికి అద్దె చెల్లించ లేక పోవటంతో ఇంటి యజమాని పోలీసుల సాయంతో తనను జూన్ 8వ తేది ఇంట్లో నుంచి గెంటేశారన్నారు. అనంతరం 10వ తేది రాత్రి ఎవరూలేని సమ యంలో ఆ ఇంటిలో వున్న వస్తువులను లారీల సాయంతో తరలించి, ఎక్కడో దాచి పెట్టారన్నారు, అప్పటి నుంచి తన వస్తువులు ఎక్కడో వున్నాయని తెలపా లని పలుమార్లు కోరటంతో పాటు, పోలీసులను ఆశ్రయించినా ఫలితంలేక పోయిందన్నారు. కట్టుబట్టలతో తాను ఇంట్లో నుంచి వచ్చేశానని, తనకు చెందిన విలువైన వస్తువులు అక్కడే వుండిపోయాయన్నారు. ఇప్పటికైన తన వస్తువులను తనకు అప్పగించాలని లలితారెడ్డి కోరారు.

## చంద్రబాబునాయుడు రాయలసీమకు చేసింది శూన్యం

### వైకాపా రాష్ట్ర నాయకులు నారదరెడ్డి

**మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



14ఏళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు రాయలసీమ జిల్లాల కు ఎలాంటి అభివృద్ధి చేయలేదని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర నాయకులు వరదా రెడ్డి నారధరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి పాలనలో కుప్పం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. చంద్రబాబు గతంలో రూ.4లక్షల కోట్లు అప్పులు చేస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ళల్లో రూ.2.80లక్షలు మాత్రమే అప్పు లు చేశారన్నారు. చిత్తూరుజిల్లా వాసిగా ఉన్న చంద్రబాబు జిల్లాలో చెప్పుకో దగ్గ ఒక్క ప్రాజెక్టు నిర్మించలేదన్నారు. రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలు ముదివేడు, నేతిగుంట్లపల్లె, ఆవులపల్లె ప్రాంతాల్లో రిజర్వాయర్‌లు నిర్మిస్తుంటే చంద్రబాబు కోర్టుకు వెళ్ళి నిలిపివేసిన ఘనత దక్కిందన్నారు. ఈ మూడు ప్రాజెక్టులు పూర్తి అయితే మూడు నియోజక వర్గాలు సస్యశ్యామలం అవుతాయన్నారు.

## శ్రామిక జన గర్జనను విజయవంతం చేయండి

**మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



విజయవాడలో ఈనెల 9న చేపట్టే శ్రామిక జనగర్జనను విజయవంతం చేయాలని ఏఐటియుసి, పట్టణ కార్యదర్శి దేవా తెలిపారు. శనివారం పట్టణ సివిల్‌సప్లై వర్కర్స్ యూనియన్‌తో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నలిగిపోతున్న కార్మిక వర్గం నరేంద్రమోడీని గద్దెదించాలి, దేశాన్ని రక్షించాలి అనే నినాదంతో శ్రామిక జన గర్జనను చేపడుతున్నట్లు తెలిపారు. ముందుగా మోటార్‌సైకిల్ ర్యాలీలు, మానవ హారాలు చేపట్టడం జరుగుతుందన్నారు. శ్రామికులు అందరూ కలిసివచ్చి జనగర్జనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డెప్ప, తిరుమలప్ప, సురేష్‌కుమార్, నరసింహులు, అయూబ్, వీరాంజ నేయులు, రఫీ, ఆంజినేయులు, దిలీప్ పాల్గొన్నారు.

## సచివాలయ పోలీస్‌కు ఎస్పిచే ప్రశంసాపత్రం

**మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



పట్టణంలోని బసినికొండ సచివాల యం కు చెందిన మహిళా పోలీస్ కె.అలేఖ్యకు జిల్లా ఎస్పి గంగాధర్‌రావు ప్రసంశాపత్రం అందజేశారు. సచివా లయ మహిళా పోలీస్‌గా విధులు నిర్వహించడంలో బేషరతుగా ఉండడం వల్లే ఆమెకు ఎస్పి ప్రశాంసాపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ మనూజారెడ్డికి వ్యక్తిగత భద్రతా ఉద్యోగిగా అలేఖ్య పని చేస్తూ పోలీస్ శాఖలో మంచి పేరు తెచ్చుకొంది. దీంతో పాటు పట్టణంలోని పలు సచివాలయ మహిళా పోలీస్‌లకు ఎస్పి ప్రశంసాపత్రాలు అందజేశారు. సచివా లయ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతల పరిరక్షణకు మహిళా పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

## అంగరంగ వైభవంగా మొహరం

**రామసముద్రం, ఆగస్టు 5 ప్రభాతవార్త**



మండలంలోని తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో మొహరం వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. మొదట హుషేన్, హుసేన్‌లకు ప్రత్యేక పూజలు, సదివింపులు చేసి హిందూ, ముస్లిం సోదరులు గ్రామంలో మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంకురార్పణ రోజు నుంచి తొమ్మిదిరోజులు పాటు పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మత సామరస్యంగా, కులమతాలకు అతీతంగా ఈ వేడుకలు నిర్వహిస్తారు. తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో బాబయ్య లకు రంగు కాగితాలు, పూజల అలంకరణలు చేశారు. పూర్వ నుంచి నాయుని వారి రెడ్డెప్ప వంశీకులు, బాబయ్యలను చక్కగా తీర్చారు. ప్రత్యేక ప్రభలతో కూడిన పీర్లను ఊరేగింపు చేస్తారు. రాత్రి సమయంలో చెక్కభజనలు, భళ్ళారి డ్రమ్స్ వాయిద్యాలు నడుమ హుషేన్, హుసేన్‌లకు గంధపు పీర్లకు పూజలు చేస్తారు. రాత్రి అగ్నిగుండం ప్రవేశం నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించ డానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

### నాసా అవార్డుల ప్రధానంలో విజయలక్ష్మి

**మదనపల్లెక్రైం, ఆగస్టు 5 ప్రభాతవార్త**



మదనపల్లె పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ మొదటి బ్రాంచ్‌లో శని వారం నాసా అవార్డుల ప్రధానం జరిగిం ది. ఈ అవార్డుల ప్రధానం ఏజిఎం సురేష్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక్కో శాస్త్రవేత కావాలని, అబ్దుల్ కలాంను అదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు సైన్స్‌పై ఆధారపడి ఉందన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ అమెరికాలనోని నేషనల్ ఏరోనాటికల్స్ అండ్ స్పేస్ వారు ప్రతి ఏడాది నిర్వహించే కాంపిటీషన్‌లో ఈ ఏడాది శ్రీచైతన్య విద్యాసంస్థలకు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలలో 37ప్రాజెక్టులు సొంతం చేసుకోవడం గర్వకారణమని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ బాలాజి, డీన్ అనీల్ కుమార్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ వెంకి, నాసా ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## నేడు తిరుపతిలో హరివరాసనం శతాబ్ధి ఉత్సవాలు

**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

రాచవీడు అయ్యప్పస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మధ్యా హ్నం 2 గంటలకు తిరుపతి మహతి ఆడిటోరియంలో హరివరాసనం శతాబ్ధి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు రాచవీటి అయ్యప్ప సేవా సమితి వ్యవస్థా పకులు సుబ్రమణ్యస్వామి తెలిపారు. అయ్యప్ప స్వామి హరిహరాసనం పాట రచించి వంద సంవత్సరాలు కావస్తోందని ఈ పాటను 1923లో కొనకందు జానకి అమ్మవారు రచించారు. వంద సంవత్సరాలు పురస్కరించు కున్నందుకు గాను ఈ ఉత్సవాలను ఐదు రాష్ట్రాల్లో ఉండే గురుస్వాములు పీఠాధిపతులు ట్రావె న్కోర్ బోర్డు మెంబరు ఆనంద్ గోపాల్ శంభు నంబంది, పి.రాజా ప్యాలెస్ ట్రస్ట్ అధ్యక్షులు శశికుమార్ వర్మ, శబరిమలై సన్నిదాన తంత్రీలు పూజారులు హాజరు కానున్నారన్నారు.

## వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

**పోరుమామిళ్ల ఆగస్టు 5, ప్రభాతవార్త**



పోరుమామిళ్ల లోని బద్వేల్ రోడ్డులో ఉన్న పద్మావతి కళ్యాణ మండపంలో జరి గిన వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్య క్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్, బి కోడూరు, పోరుమామిళ్ల కాసినాయన, కలస పాడు మొత్తం ఐదు మండలాల నుండి అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్లు గర్భి ణీలు బాలింతలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి సి గోవింద రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో దాదాపు 3500 మంది గర్భిణీ మహిళ లకు ఐసిడిఎస్ ద్వారా లబ్ది చేకూరడం జరుగుతుందన్నారు మన రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గర్భవతులకు పుట్టబోయే బిడ్డ దృఢంగా పుట్టా లంటే వారికి మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఉద్దేశంతో వారి ఇంటికే పోష కాహార కిట్లను పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు మహిళలు బలో పేతం కావాలని జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని వారి కొర కు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ రవి ప్రకాష్ రెడ్డి, ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి, పి ఆర్ అండ్ ఆర్ డి సలహాదారులు నాగార్జున్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి బద్వేల్ సిడి పిఓ శ్రీదేవి జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు సిఎం భాష చెన్ను రాజశేఖర్ ఎంపిటీసీ కల్వకురి రమణ పాల్గొన్నారు

## వ్యవసాయ విస్తరణ విద్యా సంస్థలో ఐదు రోజుల శిక్షణ

**జమ్మలమడుగు, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



హైదరాబాదులోని వ్యవసాయ విస్తరణ విద్యా సంస్థ (ఈఈఐ)లో ఐదు రోజుల పాటు అందించిన పట్టణ ప్రాంతం లో వ్యవసాయం అభివృద్ధి విస్తరణలో మెళకువల గురించి శిక్షణను దక్షిణ భారత దేశ రాష్ట్రాలకు చెందిన వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమలకు సంబంధించిన అధికారులకు డైరెక్టర్ డా.ఎం.జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈఈఈ కోర్సు కోఆర్డినేటర్ శ్రీమతి డా.ఆర్.వసంత నేతృత్వంలో శిక్షణలో ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవ సాయాధికారి మాట్లాడుతూ ఐదు రోజుల పాటు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చేసే వ్యవసా యంతో పాటు పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆసక్తి కలిగేలా శిక్షణలో మెళకువలు అందించారని తెలిపారు. ఈఈఐ డైరెక్టర్ డా.ఎం.జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శిక్షణా ధ్రువపత్రాలు అందుకున్నట్లు తెలిపారు. ఈఈఐ డైరెక్టర్ డా.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో తమ ప్రాంతాల్లో ఉన్న రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించి ఆసక్తి కలిగేలా సలహాలు, సూచనలు అందించాలని శిక్షణలో పాల్గొన్న అధికారు లను కోరారు. కోర్సు కోఆర్డినేటర్ డా.ఆర్.వసంత మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా ఎన్నో రకాల మెళకువలను శిక్షణలో పాల్గొన్న అధికారులకు ప్రయో గా త్మకంగా చేసే చోటుకు తీసుకెళ్లి చూపించి నేర్పించినట్లు తెలిపారు. ఈ శిక్షణలో యోగా మాస్టరు రవీంద్ర, యోగా శిక్షణను కూడా అధికారులకు అందించారు. కార్య క్రమంలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు. ఈఈఐ సిబ్బంది సురేష్, శ్రీనివాసరావు, రవీంద్రారెడ్డి, శ్యాం, రాజు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### డిపిఎంఒ లోకవర్ధన్

**కలికిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో ఉన్న వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్న మయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణాధికారి డా.లోకవర్ధన్ సిబ్బందిని హెచ్చరించారు. శనివారం మద్దిరికుంటపల్లె పంచాయతీలో ఉన్న వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్లినిక్‌కు చెందిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీ ఎంఒ మాట్లాడుతూ వైద్య సిబ్బంది వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లలో అందుబాటులో ఉండాలన్నారు. ఉద యం 9 గంటల నుంచి 4 గంటల వరకు రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు. క్లినిక్ లకు వచ్చే గర్భవతులకు, బాలింతలకు చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు అం దించాలని డీపీఎంఒ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మాతా శిశు మర ణాలు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్యసిబ్బందిని హెచ్చరించారు.

## తంబళ్లపల్లె పోలీసు స్టేషన్‌లో చంద్రబాబుపై ఫిర్యాదు

**తంబళ్లపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



రాష్ట్ర మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుపై స్థానిక వైకాపా నేతలు శనివారం పోలీసు స్టేషన్‌లో లిఖితపూర్వ కంగా ఫిర్యాదు చేశారు. ఉదయం మం డల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి సారథ్యంలో వైకాపా నేతలు చంద్రబాబునాయుడు శుక్రవారం అంగళ్లలో తెదేపా కార్యకర్తలను వైకాపా కార్య కర్తలపై దాడికి రెచ్చగొట్టి ఉసిగొలిపాడని ఈ సందర్భంగా జరిగిన రాళ్ల దాడికి పూర్తిగా చంద్రబాబునాయుడు కారణమని అతనిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్టేషన్ ఏఎస్పై రెడ్డప్ప నాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు కరీం, ఆర్బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వైవీ రమణారెడ్డి, అడ్వకేట్ శంకర్ నాయక్, రవీంద్ర, శంకర్‌రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

## టీటీడీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ఎంపికపై హర్షం

**తంబళ్లపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణా కర్‌రెడ్డి తిరుపతి తిరుమల దేవస్థానం ఛైర్మన్‌గా 2వ సారి ఎన్నిక కావడంపై మండలంలోని కోసువారిపల్లికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు కరుణాకర్‌రెడ్డి ప్రియ శిష్యుడు తరుగు శివారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తరుగు శివారెడ్డి గత 40 ఏళ్ల రాజ కీయ జీవితంలో భూమన కరుణాకర్‌రెడ్డికి నాటికి నేటికి ప్రధాన అనుచరు డుగా చలామని అవుతున్నాడు. శనివారం తరుగు శివారెడ్డితో పాటు మండలం లోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేశారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించండి

**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీసీహెచ్ ఎస్ డా.డేవిడ్ సుకుమార్ పేర్కొ న్నారు. శనివారం స్థానిక కమ్యూ నిటి ఆసుపత్రికి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్‌రే నమూనాలు, కాన్పుల ఓపీ మందులు ప్రత్యేక గదులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ రూ.7కోట్లతో నూతన భవనాలు ఏర్పాటు చేశారని ఆసుపత్రిలో అన్ని సదు పాయాలు అందుబాటులో ఉన్నాయని గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రసూతి సంఖ్యను పెంచాలని డాక్టర్లు అందుబాటు లో ఉండి రోగులకు సేవలు అందించాలన్నారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ ఛైర్మన్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఇది ఆసుపత్రిలో పనిచేసే ప్రమోషన్‌పై డీసీహెచ్ఎస్ అన్నమయ్య జిల్లా ఆఫీసర్‌గా వెళ్లిన సందర్భంగా డా.డేవిడ్ సుకుమార్‌కు కమిటీ సభ్యులు ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, పంచాయతీ లు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలూఫర్ బేగం, డాక్టర్లు ధరణి భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

## నాసాపోటీల్లో శ్రీచైతన్య విజయం

**రాయచోటి ఆగస్టు 5, ప్రభాతవార్త**



రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డు లోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు నాసా పోటీల్లో విజయం సాధిం చారు. శ్రీ చైతన్య స్కూల్ నాలు గవ బ్రాంచ్ విద్యార్థులు నాసా పోటీకి పంపిన ప్రాజెక్ట్ జాతీయ స్థాయిలో ఎంపికైన సందర్భంగా విద్యార్థు లకు మోమెంటోలు, మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి చైతన్య పాఠశాలల ఏజీఎం రమణ అభినందించారు. ఈ సందర్భంగా రీజనల్ ఇంచార్జ్ పి. మహబూబ్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల సైన్స్ పట్ల ఆసక్తి పెరిగి పరిశోధనా శక్తితో శాస్త్రవేత్తలుగా ఎద గొచ్చు అన్నారు. దేశవ్యాప్తంగా ఇటువంటి విజయాలు సాధించడానికి శ్రీ చైతన్య విద్యాసంస్థలు పటిష్టంగా రూపొందించిన మైక్రో షెడ్యూల్స్, అకాడమిక్ ప్రోగ్రామ్స్, నిష్ణా తులైన అధ్యాపకులే కారణమని వారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.శివార్జునరెడ్డి, కోఆర్డినేటర్ కె.కుటుంబరావు, అకాడమిక్ డీన్ జె.సురేష్, వైస్ ప్రిన్సిపల్ పి. ప్రతాప్, ప్రైమరీ ఇంచార్జ్ జి.ప్రమీల, ఏవో పి.రామనాథరెడ్డి పాల్గొన్నారు.

## విధులను బాధ్యతగా నిర్వర్తించండి

**రామాపురం ఆగస్టు 5, ప్రభాతవార్త**



విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిం చాలని కొత్తగా నియమించిన ఆశ వర్కర్లకు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి సూచిం చారు మండలంలో శనివారం కొత్తగా విధి నిర్వహణలో చేరిన ఆశా వర్కర్లకు ఉద్యోగ నియామక పత్రాలను మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అంద జేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఇద్దరికీ ఆశా వర్కర్లగా రావడం సంతోషదాయకమన్నారు గ్రామాలలో ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచి సేవలను అందించి గుర్తింపు పొందాలన్నారు ఈ సందర్భంగా కొత్తగా ఉద్యోగ నియామక పత్రాలు పొందిన షేక్ సల్మాఆయనకు కృతజ్ఞతలు తెలిపారు విధి నిర్వహణను సక్రమంగా. నిర్వహిస్తాననిఆమెతెలిపారు.

## రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా ఉండకూడదనే కుట్ర..

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



నిత్యం మానభంగాలు, దోపిడీలు, దౌర్జన్యాలకు గురవుతూ జీవిస్తే నా ప్రభు త్వం మనగోడు సాగిస్తుందని అలా కాక పోతే ప్రజలు నన్ను మరిచిపోతారని జగన్ మోహన్‌రెడ్డి భావించి రాక్షస ఆనందం పొందుతూ పాన సాగిస్తున్నారని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి అమూరి బాలదాసు విలేకరుల సమావేశంలో తెలిపారు. నగరంలోని ఎర్రముక్కపల్లి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు రెహ మాన్ కార్యాలయంలో బాలదాసు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుపై పుంగ నూరు ప్రజాక్షేత్రంలో జరిగిన దాడి జగన్ రౌడీ పాలనకు నిదర్శనమని పుంగ నూరు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచక చర్యలకు పాల్పడుతూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తూ అధికార జులుంతో పోలీసులను అడ్డుపెట్టుకొని చంద్రబాబునాయుడుపై దాడులు నిర్వహించడం నీచ సంస్కృతికి, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ రాక్షస పాలనకు రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు అన్నీ గమనిస్తు న్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు రెహమాన్, నగర మైనార్టీ సెల్ ఐటీడీపీ అధ్యక్షులు ఇమ్రాన్, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాధన వెంటే ఫలితం

### ఆచార్య రఘునాథరెడ్డి

**వైవీయూ ఆగస్టు 5, ప్రభాతవార్త**



కళాశాల దశలో నిరంతర సాధన విద్యార్థులను శిఖర స్థానం లో నిలుపుతుందని యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రధా నాచార్యు లు ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి ఉద్బోధించారు. విశ్వ విద్యాలయ ఆంగ్లశాఖ పూర్వ విద్యార్థి, వ్యక్తిత్వ వికాస నిపుణులు బి. సుబ్రహ్మణ్యం విద్యార్థు లకు "ఉన్నత లక్ష్యాలు, వ్యక్తిత్వ వికాసం, మానవీయ విలువలు" పై ఉపన్యాస కార్యక్రమం ఆంగ్ల శాఖ, వై వి యు ఆలుమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధాన ఆచార్యులు మాట్లాడుతూ వైవియు ఆంగ్ల శాఖలో చదివి వివిధ విద్యాసంస్థల్లో 200 ఉపన్యాసాలు ఇచ్చిన సుబ్రమణ్యం ప్రశంసిం చారు. ఈయన ఉపన్యాసాన్ని ప్రేరణగా తీసుకోవాలన్నారు. సానుకూల ఆలోచన లను విజయం వైపు తీసుకెళ్తా యన్నారు. వ్యక్తిత్వ వికాసం నిపుల సుబ్ర హ్మణ్యం మాట్లాడుతూ జాతీయ, ప్రపంచ స్థాయి విజేతలు, ప్రఖ్యాత వ్యక్తులుగా ఒక రోజుతో గుర్తింపు లభించదని ఎన్నో దశాబ్దాల శ్రమిస్తే కానీ ఆ స్థానానికి చేరుకోలే మన్నారు. గొప్ప వారి జీవితాలను చదివి స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. పట్టుదల, బాధ్యత, నిబద్ధత, లక్ష్యం, క్యారెక్టర్, పాజిటివ్ థింకింగ్, కొనసాగింపు వంటి ప్రాథమిక సూత్రాలను తెలుసు కొని పాటిస్తే మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. మానవతా విలువలు గురించి ఉదాహరణలతో వివ రించి ప్రేరణ నింపారు. తాను ఇవాళ ఈ స్థాయిలో ఉండడానికి కారణం విశ్వ విద్యాలయ గురువుల మార్గదర్శక మేనని గుర్తుకు చేసుకున్నారు. మన జీవితంలో తల్లి తండ్రి గురువులను ఎప్పటికీ మరవ కూడదని తెలిపారు. ఆంగ్లశాఖ ఆచా ర్యులు పద్మ, విభాగాధిపతి డా. మెర్సీ విజేత, డా. జయంత్ కశ్యప్, డా. అంకన్న, వైవియు ఆలుమ్నీ అసోసియేషన్ అధ్యక్షులు డా. టి.సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి పి. చిట్టిబాబు, అధ్యాపకులు డా. యాగాని హరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులుగా ఆచార్య రామప్రసాద్‌రెడ్డి

**వైవీయూ ఆగస్టు 5, ప్రభాతవార్త**

యోగివేమన విశ్వవిద్యాలయ సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచా లకులుగా ఆచార్య తప్పెట రాంప్రసాద్ రెడ్డి నియమితులయ్యారు. విశ్వ విద్యాల య ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వై.పి. వెంకట సుబ్బయ్య నియామకపు పత్రాన్ని ఆచార్య రాంప్రసాద్ రెడ్డి అందజేశారు. ఇదివరకు సంచాలకులుగా కొనసాగిన ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి గత నెల 31వ తేదీన పదవీ విరమణ చేయడంతో నూతన నియామకం చేపట్టారు. ఆచార్య రామ ప్రసాద్ రెడ్డి యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులుగా, హ్యుమానిటీస్ డీన్ గా పని చేస్తున్నారు. ఈయన రాయచోటి పీజీ సెంటర్ ఓ ఎస్ డి గా బాధ్యతలను చూస్తున్నారు. ఆచార్య రామప్రసాద్ రెడ్డి విశేష బోధన అను భవం ఉంది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్గా, పలు విశ్వవిద్యాలయాలకు సిలబస్ రూపకల్పనలో బిఓఎస్ సభ్యులుగా కొనసాగు తున్నా రు. భాషా సాహితీ రంగాల్లో, గ్రంథాలయ పాలనలో విశేషానుభవం ఉన్న ఆచార్య రాంప్రసాద్ రెడ్డిని బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచా లకులుగా నియ మించ డం గ్రంథాలయం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నా రు. విశ్వవిద్యాలయ ఏపీజే అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయ అభివృద్ధిలో విశేష కృషి చేసిన అనుభవం దృష్ట్యా ఈ నియామకం జరిగినట్లు అధికారులు వెల్లడిం చారు.

## ఏపిఎస్‌బిసిఎల్ డిపో మేనేజర్‌గా అయేషాబేగం

**మదనపల్లెక్రైం, ఆగస్టు 5 ప్రభాతవార్త**



పట్టణ శివార్లలోని జ్యూస్‌ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న ఏపి ఎస్‌బిసిఎల్ డిపో మేనే జర్‌గా జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిగా ఎస్.అయేషాబేగం శనివారం బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు సెబ్ ఏఈఎస్‌గా ఉన్న ఆమె బదిలీపై మదన పల్లెకు వచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రభుత్వ మద్యం దుకాణాలు నిబంధనల ప్రకారం నడిచేలా చర్యలు తీసుకొంటామన్నారు. ఈ సందర్భంగా డిపో సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కాలేజీలో పిజే సినిమా షూటింగ్

**రాయచోటి ఆగస్టు 5, ప్రభాతవార్త**



రాయచోటి పట్టణం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం యువకుడు యువ హీరో పీలం భారత్ హీరోగా నటి స్తున్న పీజే సినిమా షూటిం గ్ జరిగింది శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు చివరి ప్యాచ్ వర్క లో భాగంగా సినిమా బృందానికి సంబంధించి నటి, నటులు హీరో భరత్, డైరెక్టర్ సంతోష్ కుమార్, హీరోయిన్లు ప్రీతి రెడ్డి, నిత్యశ్రీ, జబర్దస్త్ అప్పా రావ్, ఆర్టిస్ట్ శృతి, పాల్గొన్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ పీజే సినిమా మంచి విజయం సాధిస్తుందని చిత్ర బృందం తెలిపారు.2023 అక్టోబర్ నెలలో సినిమా విడుదలకు సిద్ధంగా ఉందని హీరో భరత్ తెలిపారు. మన రాయ చోటికి చెందిన యువ హీరో భరత్ పీజే సినిమాని ప్రజలు, యువత , విద్యార్థులు ఆదరించి సినిమాని విజయవంతం చేయాలని యూత్ ఐకాన్ వినయ్‌కుమార్ కోరారు.

## విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్షార్హులవుతారు..

### – అడిషనల్ సీనియర్‌సివిల్ జడ్జీ ఎం.ప్రదీప్

**కడప లీగల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

విద్యార్థులు విద్యా సంస్థలు, కళాశాలల్లో జూనియర్ల పట్ల ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్షార్హులవుతారని ర్యాగింగ్‌ను పూర్తిగా నిషేధించడం జరిగిందని అడిష నల్ సీనియర్ సివిల్ జడ్జి, ఫుల్ అడిషనల్ ఇన్‌ఛార్జి సెక్రటరీ ఎం.ప్రదీప్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి మాట్లాడుతూ ఒక టీంను ఏర్పాటు చేయడం జరిగింది టీంలో ఒక న్యాయమూర్తి, ఇద్దరు న్యాయ వాదులు, ఒక సైక్రియాటిస్ట్, ఒక సోషల్ వర్కర్, ఒక రిటైర్డ్ విద్యాశాఖాధికారి ఉంటారు. ఈ టీం ప్రొఫెసనల్ కాలేజీలో ఉన్న అధ్యాపకులకు ర్యాగింగ్ యొక్క చెడు ప్రభావాలు, విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను నిషేధించడంతో పాటు విద్యార్థు లపై తీవ్ర ప్రభావం చూపే శిక్షాస్పద నిబంధనలు మొదలు అంశాల పట్ల సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించి క్షుణ్ణంగా అవగాహన కల్పిస్తారన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి తెలిపారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కవిత ప్రిన్సి పల్ సీనియర్ సివిల్ జడ్జి, న్యాయవాదులు చంద్రకాంతమ్మ, ప్రభాకర్, సైక్రియాట్రిస్ట్ డా.వెంకట రాముడు, ప్రొఫెసర్ రిమ్స్ సోషల్ వర్కర్ దశరథరామిరెడ్డి, రిటైర్డ్ మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నాగమునిరెడ్డి, వివిధ మెడికల్, ఫార్మసీ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రొఫెసర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విభజన హామీల కోసం యువత ఉద్యమించాలి

**కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

ఏపీ రాష్ట్ర విబజన హక్కు చట్టంలో పొందాల్సిన హామీల కోసం యువత ఉద్యమించాలని రివాల్యూషనరీ యూత్ ఫ్రెండ్ జాతీయ అధ్యక్ష, కార్యదరఖ్యులు కొరని షిబు, రాజీవ్ బెనర్జీ యువకులకు పిలుపునిచ్చారు. కడప నగరంలో వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఆర్‌వైఎఫ్ రాష్ట్ర కనెక్షన్ 2వ రోజు ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ 2014లో ఏపీని రెండు రాష్ట్రాలుగా విభజించడం జరిగింది. విభజన హక్కు చట్టంలో ఏపీకి ప్రత్యేక హోదా, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, విశాఖకు రైల్వే జోన్, ఏపీకి సెంట్రల్ యూనివర్శిటీలతో పాటు అనేక పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్ఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి జానకీరాములు మాట్లా డుతూ విభజన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం , వాటి సాధిం చకపోవడంలో అధికార ప్రతిపక్ష పార్టీలు తమ చేతకాని తనాన్ని నిరూపిం చుకున్నాయన్నారు. అనంతరం ఆర్‌వైఎఫ్ ఏపీ కోఆర్డినేషన్ కమిటీని 9 మందితో ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా నేరెళ్ల కల్యాణ్ ఓబులేసు, పొట్టిపాటి ఓబులేసు, నర్సింహ, ఫయాజ్, లోకేష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌వైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

**పాసుపోర్టు పోయినది**

ఎడగట్టు వెంకటేష్, తండ్రి : శ్రీనివాసులు తుమ్మకొండ గ్రామం, చిట్వేలి మండలం. అన్నమయ్య జిల్లా, ఎ.పి., నా పాస్‌పోర్టు నంబర్ **X0790929** పోయినది. దొరికిన వారు ఈ సెల్ : **9014688593**కు తెలుపగలరు.

**MISSING CERTIFICATE**

Challa Dheeraj Darshan S/o. Challa Rajasekhar D.No. 52/ 262-2, Nabikota, YSR Kadapa (Dist), A.P. Lost my 10th Class Original marks list a I.T.I. Circle any body findouting pl inform my cell: 9494449355.

**WANTED**

Diploma E.E.E : OC, SC (W), OC, BC-D for the Post of High skilled Contract Labo ur and ITI ELECTRICIAN : OC, BC-B(W), OC, OC(W) for the post of skilled contract labour and 10 th Pass OC, BC-D (W), OC(W) for the post un-skilled Cont ract Labour applications are rece ived at S.N.CONSTRUCTIONS, NGO Colony, Kadapa. Last date for recei ved apllications 6/8/2023

**M/s. S.N. CONSTRUCTIONS**
Mob: 99858 67887

## పత్రిక ప్రకటన

ఆర్.ఓ.సి.128/కెయంసి/యఫ్2/2022 — కడప నగర పాలక సంస్థ
తేది : 05-08-2023

కడప నగరపాలక సంస్థ వారిచే సీజ్ చేయబడిన సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ మరియు నిషేధిత ప్లాస్టిక్ కవర్స్‌ని కడప నగర పాలక సంస్థ వారిచే 1 కెజికి నిర్ణయించబడిన రూ.20/- ధరకు గాను లేదా పైబడి కొనుగోలు చేయుటకు ఆసక్తి కలిగిన సంస్థల నుండి ఆసక్తి వ్యక్తికరణ దరఖాస్తులు కోరడమైనది. కావున ఆసక్తి వుండి, అనుభవము కలవారు. కాలుష్యనియంత్రణ మండలి నుంచి అనుమతి మరియు రీసైక్లింగ్ సర్టిఫికెట్ పొందియున్నవారు మాత్రమే నేరుగా మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వారికి లేదా ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వారికి ఆసక్తి వ్యక్తీకరణ పత్రములతో పాటు సంప్రదించగలరు.

**అడిషనల్ కమీషనర్**
**కడప నగర పాలక సంస్థ**

## పత్రిక ప్రకటన

ఆర్.ఓ.సి.128/కెయంసి/యఫ్2/2022 — కడప నగర పాలక సంస్థ
తేది : 05-08-2023

కడప నగరపాలక సంస్థ పరిధిలోని యావత్ డివిజన్ల నుండి సేకరించబడి, చెత్త సేకరణ కేంద్రంలో నిల్వ చేయబడిన తడి చెత్త నుండి మరియు పొడి చెత్త నుండి వేరు చేయబడిన అన్ని రకముల పొడి చెత్తను ఆసక్తిదారులు తమ సొంత ఖర్చులతో తమ సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వేరుపరచిన వివిధ రకముల పొడి చెత్తను కడప నగరపాలక సంస్థ వారి నుండి ఒక కేజీకి తాము చెల్లించ గల ధరను తెలుపగలరని కోరడమైనది. కావున ఆసక్తి వుండి, అనుభవము కలవారు, కాలుష్యనియంత్రణ మండలి నుంచి అనుమతి మరియు రీసైక్లింగ్ సర్టిఫికేట్ పొందియున్నవారు మాత్రమే నేరుగా మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వారికి లేదా ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వారికి ఆసక్తి వ్యక్తీకరణ పత్రములతో పాటు సంప్రదించగలరు.

**అడిషనల్ కమీషనర్**
**కడప నగర పాలక సంస్థ.**

## గోడ పత్రాలు ఆవిష్కరించిన కలెక్టర్ వి.విజయరామరాజు



కడప కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:

ఆగస్టు 21, 22 తేదీల్లో జరగనున్న ఏపీఎన్జీవో అసోసియేషన్ 21వ రాష్ట్ర కౌన్సిల్‌కు సంబంధించిన గోడ పత్రికను కడప జిల్లా కలెక్టరు వి.విజయరామ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ ఆర్ కడప జిల్లా ఎన్జీవో అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు జిల్లా కలెక్టర్ విజయ రామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. జిల్లా నుంచి పెద్దఎత్తున ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగస్తుల న్యాయమైన డిమాండ్లపై విజయవాడ కౌన్సిల్ సభ వేదికగా సీఎం జగన్ మోహన్‌రెడ్డిని కోరతామన్నారు. కార్యక్రమంలో సహాధ్యక్షులు తిమ్మారెడ్డి, జిల్లా నాయకులు పి.నిత్యపూజయ్య, శ్రీనివాసులు, ఎన్.రాజశేఖర్, బాలపుల్లయ్య, జయలక్ష్మి, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి శైలేశ్వర్‌రెడ్డి, సిటీ నాయకులు ఆర్.వి.నాగార్జున, రాజగోపాల్‌రెడ్డి, పద్మనాభం, సుహాసిని, వెంకటరామరాజు, సురేష్, తాడిపత్రి అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నాడు - నేడు పనులు సత్వరమే పూర్తి చేయాలి

### డిఈఓ పురుషోత్తం



మదనపల్లెక్రైం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

పాఠశాలల్లో నాడునేడు పనులను సత్వరమే పూర్తి చేయాలని అన్నమయ్య జిల్లా డిఈఓ శ్రీరామ పురుషోత్తం అన్నా రు. శనివారం మదనపల్లె, తంబళ్ళ పల్లె నియోజకవర్గాల్లోని రెండవ విడత నాడునేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో డిఈఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పనులను జులై 31లోగా పూర్తి చేయాల్సి ఉందన్నారు. వర్షాల వల్ల పనుల్లో జాప్యం జరిగిందన్నారు. ఈ పనులను ఈనెల 31లోపు పూర్తి చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. రెండవ విడతలో 1038పాఠశాలలను ప్రభుత్వం ఎంపిక చేసిందని వీటికి గానూ రూ.103కోట్లు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇందులో రూ.85 కోట్లు వినియోగించామని తెలిపారు. స్థానిక బాలాజినగర్ ఉర్దూఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గణితం ఉపాధ్యాయురాలు తమకు వద్దని పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చేసిన నేపథ్యంలో కలెక్టర్ విచారణ నిమిత్తం త్రిమ్యాన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారు విచారణ చేసి రిపోర్టు ఇచ్చిన తరువాత ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించి పాఠశాల ప్రతిష్టను నిలపాలన్నారు. డిఈఓను ఈ సందర్భంగా హెచ్ఎంలు సన్మానించారు.

## చంద్రబాబుపై రాళ్లదాడి అమానుషం

### రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు



ప్రొద్దుటూరు ఆగస్టు 5, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి నేతృ త్వంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి ఎల్లబోతుల నాగరాజు ఆధ్వ ర్యంలో పుంగనూరులో చంద్రబాబుపై జరిగిన దాడిని ఖండిస్తూ స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా నల్లబోతుల నాగరాజు మాట్లా డుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పర్యటనలు అడ్డుకుంటూ రాళ్లదాడి చేయడం అమానుషమని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. నాలుగు సంవత్సరాలుగా టిడిపి కార్యకర్తలు, నాయకుల పైన దాడులు చేస్తూ పోలీసులను అడ్డం పెట్టుకొని కేసులు పెట్టి తెలుగుదేశం పార్టీ నాయకు లను కార్యకర్తలను మానసికంగా శారీరకంగా ఇబ్బంది పెట్టడం చూస్తూ ఇన్నాళ్లు సహనంగా ఉన్నామన్నారు. కానీ ఇకపైన మీరు చేస్తున్న దౌర్జన్యాలను దాడులను తిప్పికొడతాం ఖబర్దార్ పెద్దిరెడ్డి మా కార్యకర్తల పైకి వస్తే మాటకు మాట దెబ్బకు దెబ్బ దేనికైనా సిద్ధమని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సీఎం సురేష్‌నాయుడు, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియర్ తెలుగు యువత ప్రొద్దుటూరు అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి తెలుగు యువత సభ్యులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకుడు, కార్యకర్తలపై దాడి అమానుషం : ఖాదర్‌బాషా



కమలాపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

సాగునీరు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ఈనెల 4వ తేదీ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అంగళ్లు వద్దకు రాగానే వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఏపీ మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడు, జెడ్+ కేటగిరి భద్రతలో ఉన్న ఒక నాయ కుడిపై రాళ్ల దాడికి దిగడం పుంగనూరు బైపాస్ సమీపంలో వైఎస్ఆర్‌సీపీ నాయ కులు అసలు షెడ్యూలులో లేని చంద్రబాబునాయుడు పుంగనూరు పర్యటన అడ్డుకుంటామని టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి చేసిన వారిని వదిలిపెట్టి టీడీపీ కార్యకర్తలైన పోలీసులు దాడి చేయడం చూస్తుంటే రాష్ట్రంలో ఇప్పటికే కనుమరుగైన ప్రజా పరిపాలన కాస్త ఇంకా దిగజారిపోవడం రాష్ట్రంలో ఒక్క నియంత అయిన మిట్లర్ పరిపాలనలా ఉందని తెదేపా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా అన్నారు. రాబోయేది తెదేపా ప్రభుత్వమే అని తమపై దాడులు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ నాయకులు రవి శంకర్, గోపాల్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రామాంజ నేయులు, శేషారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, దేవాంజనేయులు, సుబ్బయ్య, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపరిచిత నెంబర్ల వాట్సాప్ కాల్స్‌ను స్వీకరించవద్దు

– పెట్టిన డబ్బుకు రెట్టింపు డబ్బులు అనే మాయమాటలు నమ్మొద్దు

– ప్రజలకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సూచన

కడప క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త:



ఇటీవల కాలంలో వాట్సాప్ కాల్స్ ద్వారా అధికంగా సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడి అమాయకుల నుంచి రూ.లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. వాట్సాప్ కాల్స్ ద్వారా హనీ ట్రాప్ (న్యూడ్ వీడియో కాల్స్ ద్వారా బ్లాక్ మెయిల్ చేసి రూ.లక్షలు డిమాండ్ చేయడం), ఇతర సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని ఎస్పీ తెలిపారు. అపరిచితుల నుంచి వచ్చే వాట్సాప్ కాల్స్‌ను స్వీకరించవద్దని తెలిపారు. నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో అత్యధికంగా వాట్సాప్ కాల్స్ ద్వారా పలువురు తాము మోసపోయినట్లు ఫిర్యాదు చేస్తున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ఉద్యోగాల పేరిట, డబ్బులు రెట్టింపు చేస్తామంటూ చెప్పే మాయమాటలు నమ్మొద్దని ఆయన సూచించారు. ముందుగా రూ.1000 మరుసటిరోజు రూ.500, రూ.1000 అదనంగా కలిపి అకౌంట్‌లో జమ చేసి ఎర వేస్తారని అనంతరం డబ్బులకు ఆశపడి రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టే అమాయకులను మోసం చేస్తారని ఎస్పీ వివరించారు. బ్యాంక్ అకౌంట్ డీ ఆక్టివేట్ అయిందని ఈ కింది లింక్‌ను క్లిక్ చేయమని మెసేజ్‌లు వస్తాయని వాటిని క్లిక్ చేస్తే బ్యాంక్ ఖాతాలో ఉన్న నగదు సైబర్ నేరగాళ్లకు చేరుతుం దన్నారు.

### మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే బాధితులు సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి

మొబైల్ ఫోన్ దొంగలించబడిన పోగొట్టుకున్న వెంటనే బాధితులు సీఐఈఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) వెబ్ సైట్‌లో పిర్యాదు చేయాలని ఎస్పీ అన్బురాజన్ పేర్కొన్నారు. తక్షణమే సదరు పోన్ బ్లాక్ చేసి ఫోన్ రికవరీ అయిన తరువాత సీఈఐఆర్ వెబ్ సైట్‌లో వెళ్లి ఇన్ బ్లాక్ చేసుకోవచ్చని తెలిపారు. సైబర్ క్రైం ఇన్‌ఛార్జి డీఎస్పీ బాలస్వామిరెడ్డి ఆధ్వర్యంలో సీఈఐఆర్ ద్వారా 53 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. ప్రజలకు సైబర్ క్రైంకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్‌లైన్ వెబ్ సైట్ డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.సైబర్‌క్రైం.గో.ఇన్ ద్వారా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్‌లో మరియు టోల్ ఫ్రీ నంబరు 1930కి ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు ఎస్పీ సూచించారు.

## చంద్రబాబు పైశాచికత్వానికి పరాకాష్ట

పీలేరు, ఆగస్టు5 ప్రభాతవార్తః

చంద్రబాబు పోలీసులకు ఇచ్చిన రూట్‌మ్యాప్ ప్రకారం హైవేపై భద్రత కల్పించారు. అయితే చంద్రబాబు హటాత్తుగా రూట్ మ్యాప్ మార్పుచుకుని అనుమతి తీసుకోకుండా పుంగనూరులోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. దాంతో పోలీసులు అడ్డుకోవడంతో తెదేపా కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసులపై దాడి చేయించడం చంద్రబాబు పైశాచికత్వానికి పరాకాష్ట అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు.

## కుట్రలు కుతంత్రాలకు కేరాఫ్ చంద్రబాబునాయుడు

### మాజీ జడ్పీటీసీ జయరామచంద్రయ్య ఆగ్రహం

పీలేరు, ఆగస్టు 4 ప్రభాతవార్తః



కుట్రలు కుతంత్రాలకు కేరాఫ్ చంద్రబాబు నాయుడు అని అల్లర్లు సష్టిం చడం ఆయన నైజనం అని మాజీ జడ్పీ టీసీ జయరామచంద్రయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు పుంగనూరు పర్యటనలో భాగంగా జరిగిన అల్లర్లపై ఆయన శ్రేణుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మాజీ సీఎం , 14 సంవత్సరాలు సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడుకు మతిభ్రమించి రాజకీయంగా ప్రజాదరణ లేకపోవడంతో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాగే కొనసాగితే మరిన్ని దురదష్ట సంఘటనలు జరిగే అవకాశం ఉందన్నారు. దీనిపై ప్రత్యేక చొరవ తీసుకుని చట్టపరమైన చర్యలు చేపట్టి ప్రజలలో శాంతిభద్రతలు కాపా డాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జయరామ చంద్రయ్య, సుబ్బారెడ్డి, సిద్దయ్య, ఆంజినేయులు, కిరణ్‌నాయుడు, శ్రీకాంత్‌రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, కాటమయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నేడు హ్యాండ్ బాల్ ఎంపికలు

కడప కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:

ఈనెల 19, 20 తేదీల్లో ప్రకాశం జిల్లా ఒంగోలులో జరగబోయే పురుషుల సీనియర్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌కు సంబంధించి ఆదివారం ఎంపికలు జరుగనున్నాయని హ్యాండ్ బాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు చిన్నపరెడ్డి, సీనియర్ ప్లేయర్ శివప్రసాద్‌లు పేర్కొన్నారు. కడప నగరంలోని మున్సిపల్ మైదానంలో ఉదయం 9 గంటల నుంచి సెలక్షన్లు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొనాలని కోరారు మరిన్ని వివరాలకు 9985276072 నంబరును సంప్రదించాలన్నారు.

## ఇసుక ట్రాక్టరు-ద్విచక్రవాహనం ఢీకొని ఒకరు మృతి

### ఒకరికి తీవ్ర గాయాలు





కేవి.పల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్తః

మండలంలోని గ్యారంపల్లె సమీపంలోని చెరువుకట్ట వద్ద చిత్తూరు- కడప జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. రాయచోటికి చెందిన గంగాధర్ (28) అత్తగారి ఇల్లు పీలేరుకు వచ్చి ద్విచక్రవాహనంలో తిరిగి వెలుతున్నాడు. మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టరు ఢీకొంది. ట్రాక్టరు వేగంగా ఢీకొనడంతో గంగాదర్ అక్కడికక్కడే మతిచెందారు. వెనుక వైపు ఉన్న దినేష్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతనిని మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. మతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పోటీ ప్రపంచంలో నైపుణ్యత అవసరం

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:




మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ సచివాలయంలో పని చేస్తున్న వార్డు సెక్రటరీస్ 4 రోజులు శిక్షణ కార్య క్రమాన్ని డిజిల్ అండ్ సోషల్ మీడియా అవేర్ నెస్ ట్రైనింగ్ ప్రోగ్రాం మీద స్థానిక స్మిత్ రోడ్డులో ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యు కేషన్‌లో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కడప కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ సచివాలయంలో పని చేస్తున్న ప్రతి సిబ్బందికి నైపుణ్యత చాలా అవస రమని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీద అవగా హన ప్రజల్లో కల్పించి వారికి తోడు ఉండాలని పిలుపునిచ్చారు. శిక్షణ అయిన వార్డు సెక్రటరీ సర్టిఫికెట్లు, మెటీరియల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో నోడల్ ఆఫీసర్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతి యాజ్ అహ్మద్‌తో పాటు సిబ్బంది సుబ్బరామిరెడ్డి, తేజ, కల్యాణి పాల్గొన్నారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు అపరణ

కడప క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

కడపనగరం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతంలో కిరాణా షాపు నిర్వహిస్తున్న ఓ మహిళ మెడలో బంగారు గొలుసును గుర్తు తెలియని యువకులు లాక్కెళ్లినట్లు ఎస్సై నారాయణ తెలిపారు. ఎస్టేట్‌కు చెందిన రమాదేవి కిరాణాషాపు నిర్వహిస్తోంది. శనివారం ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంలో వచ్చి వాటర్ ప్యాకెట్లు అడిగారు. ఆమె వాటర్ ప్యాకెట్లు ఇచ్చేందుకు పక్కకు మెడను తిప్పగా ఆమె మెడలోని బంగారు గొలుసునులాక్కొని పరారైనట్లు ఎస్సై నారాయణ తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వన్‌టౌన్‌లో పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

కడప క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

కడప నగరంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో పోలీసు విధులకు ఆటంకం కలిగించిన స్థానిక రాజారెడ్డివీధికి చెందిన శ్రీనివాస్, స్వరాజ్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ నాగరాజు తెలిపారు. స్వరాజ్‌కు సంబంధించిన ఓ కేసు 2019 నుంచి స్థానిక కోర్టులో విచారణ జరుగుతోంది. అయితే గత కొద్ది రోజులుగా స్వరాజ్‌కుమార్ కోర్టులో కాకుండా తన కేసును పోలీసులే పరిష్కరించాలని పోలీసు స్టేషన్‌కు వచ్చి అప్పుడప్పుడు పోలీసులతో వాగ్వాదం పడుతుండేవాడు. ఈ నేపథ్యంలో శనివారం పోలీసు స్టేషన్‌కు వెళ్లి తన కేసు పరిష్కరించాలని స్టేషన్‌లోని వస్తువులను చెల్లా చెదురుగా పడేసి పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగరాజు తెలిపారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

చాపాడు ఆగస్టు 5, ప్రభాతవార్త



మండల పరిధిలోని కర్నూలు జాతీ య రహదారి ద్వారకానగరం అమృత్ పాల కేంద్రం వద్ద, చాపాడు మండల కేంద్రం ప్రధాన రహదారి నాలుగు రోడ్ల కూడలి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయా లయ్యాయి. వివరాలకెళితే మైదుకూరు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన నాగ మునయ్య అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంలో గుడిపాడుకు వెళుతుం డగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి, మైదు కూరుకు చెందిన ఆరిఫ్ ప్రొద్దుటూరు నుండి మైదుకూరుకి తన ద్విచక్ర వాహనంలో వస్తుండగా రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. జరిగిన ప్రమాదాలపై విచారణ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై మైనుద్దీన్ తెలిపారు.

## ఉరి వేసుకుని వాలంటీర్ ఆత్మహత్య

చాపాడు ఆగస్టు 5, ప్రభాతవార్త



మండల పరిధిలోని కొత్త రాజు వారి పేట గ్రామానికి చెందిన ఆవుల వీర వంశీ (24) వాలంటీర్ ఆత్మహత్య ఘటన శనివారం చోటుచేసు కుంది. గ్రామానికి చెందిన వరలక్ష్మికి ఇరువురు కుమారులు. చిన్నవాడైన మృతుడు వంశీ వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## విద్యార్థులకు ఇంటర్నషిఫ్‌లు



కురబలకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

మిట్స్ కళాశాలకు చెందిన బిటెక్ మూడవ సంవత్సరం విద్యార్థి పవిత్ర, సాజిదాకు ఇంటర్నషిప్‌లు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి డైజన్ అండ్ మ్యాన్ ఫ్యాక్చ రింగ్ లపై కాంచీపురంలో ఇంటర్నషిప్‌లు నిర్వహించేందుకు వారికి అవకాశం కలిగిందని ఆయన తెలిపారు. కంప్యూటర్ సైన్స్‌లో రీచర్జ్ ఇంటర్నషిప్‌ల్లో భాగంగా మిషన్ లర్నింగ్ యూసింగ్ పైథాన్‌పై ఈ ఇంటర్నషిప్‌లు లభించా యని ఆయన తెలిపారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వారిని కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్ అభినందించారు.

## నాదెండ్ల మనోహర్‌ను కలిసిన కోడూరు జనసేన నాయకులు



జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్‌ను కలిసిన రైల్వేకోడూరు జనసేన కార్యకర్తలు

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలానికి చెందిన జనసేన నాయకులు విజయవాడలోని జనసేన కార్యాలయంలో రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కోడూరు జనసేనపార్టీ కార్యక్రమాలను కూలంకశంగా నాదెండ్ల మనోహర్‌తో చర్చించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్రెడ్డి ప్రసాద్, కొండేటి రమణ, ఉత్తరాధి శివ, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెస్, కాస్మొటిక్స్ ఛార్జీలను విడుదల చేయ్యాలి

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రభుత్వ వసతి గృహాలలో పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మొటిక్స్ ఛార్జీలను తక్షణమే విడుదల ఏయాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎఫ్) ఆధ్వర్యంలో శనివారం పరిపాలనాధికారి విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ గత ఆరునెలల నుంచి పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలు విడుదల చేయకపోవడం వలన ఒక్కొక్క హాస్టల్ వార్డెన్‌కు ప్రతి నెల కాలేజీ హాస్టల్‌కు అయితే 1.50లక్షలు ప్రీమెట్రిక్ హాస్టల్ అయితే నెలకు రూ.90వేలు బిల్లులు పెండింగ్‌లో పెట్టడం వలన హాస్టల్ నిర్వహణ చేయలేక హాస్టల్ వవార్డెన్లు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మొటిక్ ఛార్జీలను విడుదల చేసి ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్ విద్యార్థుల ఆకలి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ నగర నాయకులు ఆజాద్, రాఘవ, రాజశేఖర్ పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పూజలు

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:



రాయచోటి-వేంపల్లె రహదారి మర్రి చెట్టు వద్ద వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ అర్చ కులు నారాయణశాస్త్రి ఆధ్వర్యంలో మూల విరాట్టుకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూలతో అలంకరించారు. వచ్చిన భక్తులకు నరసింహ స్వామి దర్శన భాగ్యాన్ని కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అనుమానాస్పద మృతి

చిట్వేలి, ఆగస్టు 5 ప్రభాతవార్త



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కోడూరు మండలం కమలానగర్ యానాదికాలనికి చెందిన నగిరిపాటి సిద్దమ్మ(27) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన చిట్వేలి మండల పరిధిలోని మైలపల్లె హరిజనవాడ వద్ద చోటు చేసు కుంది. తనభర్త చిన్నోడితో కలిసి గత బుధవారం తండ్రి ఇంటికి వచ్చారని, కాగా మృతురాలి చెల్లెలు చెంచమ్మ తన అక్క సిద్దమ్మ కనిపించలేదని, వారి మధ్య గత వారంరోజులుగా గొడవలు ఉన్నాయని చిట్వేలి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో సిద్దమ్మ చనిపోయిందని, ఆమెను మామిడితోటలో పాతిపెట్టారని పోలీసులు తెలిపారు. తహశిల్దారు శిరీషా, డిఎస్‌పి చైతన్య, సిఐ మధుసూదన్‌రెడ్డిల సమక్షంలో పాతిపెట్టిన శవాన్ని వెలికితీసి పంచనామా నిర్వహించి శవపరీక్ష నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించామని కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు స్థానిక ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు.

## సగానికి సగం తగ్గిన టమోటా ధరలు

### డిమాండ్ లేకనే ధరలు తగ్గుముఖం మొన్న కిలో రూ.200 - నేడు రూ.100

మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :

టమోటా ధరలు ఉన్నఫలంగా సగానికి సగం తగ్గు ముఖం పట్టాయి. దిగుబడి తగ్గినా బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడం వల్లే ధరలు నాలుగు రోజుల్లోనే గణనీయంగా తగ్గాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. రెండురోజుల క్రితం టమోటా కిలో రూ.200లు ధర పలకగా నేడు కిలో టమోటా కేవలం రూ.100లు ధర పలికింది. మార్కెట్‌యార్డుకు కేవలం 195మెట్రిక్ టన్నుల టమోటాలు మాత్రమే వచ్చాయి. ధరలు మాత్రం పదికేజీల టమోటా బాక్స్ మొదటిరకం రూ.960నుంచి 1000వరకు గరిష్టధర పలికింది. రెండవ రకం రూ.850నుంచి 890ల వరకు ధర పలికింది. మదనపల్లె మార్కెట్‌యార్డు నుంచి టమోటాలు ఎగుమతి చేసే ప్రాంతాల్లో టమోటా దిగుబడి ఉండడం వల్ల ధరలు తగ్గాయంటూ పలువురు చెబుతున్నా రు. ఇంకా ధరలు తగ్గుతాయని వ్యాపారస్తులు తెలిపారు. ఇన్నాళ్ళు టమోటాకు బంగారు ధరలు పలకడంతో రైతులు లక్షాధికారినుంచి కోటీశ్వర్లుగా మారారు. ప్రభుత్వం సైతం సబ్సిడీతో టమోటాలను కొనుగోలు చేసి రైతుబజార్‌లో రూ.50లకే విక్రయించింది.



మార్కెట్‌కు వచ్చిన టమోటాలు

ఇలాంటి అత్యధిక ధరలు మా ర్కెట్‌యార్డులో ఇదే తొలి అంటూ అధికారులు సైతం తెలి యజేశారు. ఉన్నఫలంగా ధరలు తగ్గడంతో కొత్తగా సాగుచేసి న టమోటా రైతులు కాస్త నిరాశకు గురవుతున్నారు.

## మహిళా సాధికారితకు జగన్ ప్రభుత్వం పెద్ద పీఠ

### ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష

కడప, ఆగస్టు 5 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్ద పీఠ వేసి ప్రతి గడప గడపకువెళ్లి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శనివారం స్థానిక 45/1 డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి గుత్తిరెడ్డి అంకమ్మ, జి.శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఊటుకూరు సచివాలయం-3 పరిధిలోని భగత్ సింగ్ నగర్, రామాలయం గుడి ప్రాంతంలోని పలు వీధులు, ప్రాంతాలలో గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. . 95వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భా గంగా ఉప ముఖ్యమంత్రికి అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతు న్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ



పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు లబ్ది చేకూరిందని ఆనందం వ్యక్తం చేసిన లబ్దిదారులు ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, బాలస్వామిరెడ్డి, పవర్ అల్తాఫ్, నిరంజన్ రెడ్డి, అక్బర్ అలీ, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాలు ప్రారంభం

**దువ్వూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జిల్లెళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లను స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లెళ్ల గ్రామంలో భవనాలను రూ.24లక్షలతో నిర్మించామన్నారు. సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే పాలన వస్తోందన్నారు. మొత్తం సమస్యలన్నీ ప్రజలు గ్రామ సచివాలయాల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఆర్‌బీకేలలో రైతులకు ఎరువులు, సూచనలు అందుతాయన్నారు. వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త రామిరెడ్డి, ఇతర మండల స్థాయి అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# శాశ్వత పథకాలు ఎక్కడ?

**ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆరోపణ**



**రాయచోటి, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జనాకర్షణ పథకాలు చేపట్టి శాశ్వత పథకాలకు నీళ్లు వదిలారని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు రాయచోటి పట్టణం కొత్తపేట బోస్ నగర్ ప్రాంతాల్లో శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేపట్టిన రాష్ట్రానికి చంద్రబాబు గ్యారెంటీ, బాదుడే బాదుడు కార్యక్రమం లో రమేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల కాలంలో తాగునీటి పథకాలు సాగు నీటి పథకాలు రోడ్లు డ్రైనేజీలు చెరువులు చెక్ డ్యాముల నిర్మాణాలు లేవన్నారు పథకాలు మంజూరు చేస్తున్నట్లు మంజూరు చేస్తున్నట్లు జీవోలు ఇవ్వడం నిర్మాణాలు చేపట్టకపోవడం ఈ ప్రభుత్వంలో ఆనవాయితీ అన్నారు ప్రజలను కల్లి బొల్లి మాటలతో ఎంత కాలం మోసం చేస్తారని రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు కొత్తపేట బోస్ నగర్ లో ఇంటింటికీ వెళ్లి రమేష్ కుమార్ రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు వైసీపీ ప్రభుత్వం పనితీరు అడిగి తెలుసుకున్నారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి లక్కిరెడ్డిపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి చంగా ఈశ్వరయ్య మాజీ కౌన్సిలర్ మహబూబ్ బాషా కొట్టే చలపతి పట్టణ ఉపాధ్యక్షులు రెహమాన్ ఎంవీ రమణారెడ్డి పుల్లగూర రామానుజులు శివరాం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రత ఆశావర్కర్‌లదే

**ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**



**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆరోగ్య భద్రత అంతా ఆశావర్కర్‌లదే అని వారు నిత్యం ప్రజాసేవ కోసమే పనిచేస్తారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన కొంతమంది నూతనంగా ఆశావర్కర్‌లను ఏర్పాటు చేసి వారికి నియామక పత్రాలను శనివారం అందజేశారు. ముఖ్యంగా బాధ్యతగా విధులు నిర్వహించి చక్కటి పేరును సొంతం చేసుకోవాలని ఆశావర్కర్‌లకు సూచించారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీరికి జీతాలు పెంచి ఆయన నిజాయతిని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్‌పిటిసి రత్నమ్మ, సుధాకర్‌రాజు, పుల్లంపేట వైద్యులు సానె శేఖర్, రమణారెడ్డి, ఉప ్పరపల్లె సర్పంచ్ ఆనాల చెంగల్‌రెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి,వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం
# రైతులకు జగన్ అందించిన వరం

**ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి**



**రాజంపేట అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త**

సొంత భూములు కళ్లముందు ఉన్నా అవసరానికి పనికిం ా క ు ం డా ఇబ్బందులు వచ్చినా అమ్ముకునే పరిస్థితి లేకుండా ఉన్న చుక్కల భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని అందించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన వరమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం సబ్‌కలెక్టర్ కార్యాలయ సభాభవన్‌లో చుక్కల భూములకు క్లియరెన్స్ చేసి పట్టాలు పంపిణీ చేసే కార ్యక్రమాన్ని నిర్వహించారు. చుక్కల భూములకు పరిష్కారం లభించిన పట్టాదారులకు జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి, ఆర్‌డిఓ రామక్రిష్ణారెడ్డిలతో కలిసి పట్టా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల రైతాంగానికి చుక్కల భూముల సమస్యలు పరిష్కారం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చుక్కల భూములను ఎన్‌ఓసి కోసం గతంలో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగేవారని ఆ సమస్యను శాశ్వతంగా జగన్‌సర్కార్ పరిష్కరించిందన్నారు. ఆర్‌డిఓ రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ చుక్కలభూముల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం తీసుకోని నిర్ణయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుని రైతుల చిరునవ్వుకు కారణమయ్యారన్నారు. రాజంపేట డివిజన్‌లో 9 మండలాల్లో 316 మందికి 4405 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేడం జరిగిందన్నారు. తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి మాట్లాడుతూ రాజంపేట మండలంల 120 ఎకరాల విస్తీర్ణంలోని భూములు చుక్కల భూముల నుంచి పరిష్కారం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచాలి

**– ఏఎస్‌డబ్ల్యూఓ జయప్రకాష్**



**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

వసతి గృహాలలో చదివే విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచాలని ఏఎస్‌డబ్ల్యూఓ జయప్రకాష్ పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లెలోని ఎస్సీ బాలుర బాలికల వసతి గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వంటలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం అన్ని అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి ఉదయం సాయంత్రంవేళల్లో స్టడీలు నిర్వహించాలన్నారు. వసంత గృహాలలో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తే ట్రిబుల్ ఐటీ కార్పొరేట్ కాలేజీల్లో సీట్లు సాధించవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న స్టడీ మెటీరియల్ నోటు పుస్తకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓలు శ్రీనివాసులు, ప్రసాద్, సావిత్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండెం లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

**చిన్నమండెం, ఆగస్టు 05ప్రభాతవార్త:**



మండలంలోని దేవగుడిపల్లి గ్రామంలో జల్లా వాండ్లపల్లె సమీపంలో మాండవ్యనది ఒడ్డున వెలిసిన మహామాన్వితుడు మండెం లక్ష్మీ నరసింహస్వామికి శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రతి శనివారం ఇక్కడికి మండల వాసులే కాక వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తారు. వారిచేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింప చేసి, పూజారులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మట్కా, అక్రమ మద్యం విక్రయిస్తున్న ఐదుగురు అరెస్ట్

**– 10 మద్యం బాటిళ్లు, 5 మట్కా స్లిప్పులు, రూ.17,980 స్వాధీనం**



**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ కె.రాజారెడ్డికి రాబడిన సమాచారం మేరకు శనివారం మట్కా నిర్వహిస్తూ, అక్రమ మద్యం విక్రయిస్తున్న 5 మందిని ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డులో ఉన్న మునెయ్యస్వామి గుడి వెనక ఆవరణలో అరెస్టు చేయడం జరిగింది. సీఐ రాజారెడ్డి వివరాల మేరకు తమ సిబ్బంది దాడులు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లు, 5 మట్కా స్లిప్పులు, రూ.17,980 స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిని అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ మరియు సిబ్బందిని ఏఎస్పీ ప్రేరణకుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పత్రికా ముఖంగా హెచ్చరించారు.

# ఎన్‌టిఆర్ కాలనిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



**రాజంపేట అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త**

రాజంపేట హెల్పింగ్‌హ్యాండ్స్ సంస్థ మండలంలోని ఎన్‌టిఆర్ కాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం విద్యా సామగ్రిని అందజేసింది. ప్రధానోపాధ్యాయులు ఎం.నరసారెడ్డి, ఎంఇఓలు రఘునాధ్‌రాజు, సుబ్బరాజులతో కలిసి హెల్పింగ్‌హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు పలుకూరి వెంకటరమణ చేతులమీదుగా విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. పిల్లలకు కాపీ రైటింగ్ బుక్స్, పలకలు, నోటుబుక్కులు ఇతర విద్యా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధులు రామమూర్తి, మణి, ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంటకోత ప్రయోగాలపై శిక్షణ



**పుల్లంపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త**

పుల్లంపేటలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో పంటకోత ప్రయోగాలపై ఆర్‌బికె సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటి గణాంక అధికారి రాయచోటికి చెందిన నాగరత్నమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటకోత ప్రయోగాలు రబీ కాలంలో నువ్వుల పంటపై మండలంలో రామసముద్రం, దేవసముద్రం గ్రామాలు ఎంపికయ్యాయన్నారు. పంటకోత ప్రయోగాలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పొలం ఎంపిక, సర్వే నంబరు ఎంపికలు పంటకోత ప్రయోగం మెళుకువుల గురించి ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కృష్ణచైతన్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరంలా ముఖ్యమంత్రి సహాయనిధి

**ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

అనారోగ్యాల పాలై ఆర్థిక ఇబ్బందులు పడ్డవారికి ముఖ్యమంత్రి సహాయనిది వరంలా మారిందని ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నియోజక వర్గంలో 10 మంది లబ్ధిదారులకు రూ 24.65 లక్షలు మంజూరు అయ్యాయి. ఈ చెక్కులను స్థానిక నాయకులతో కలసి లబ్ధిదారులకు రాయచోటి వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో అందచేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైద్య అవసరాల కోసం అప్పులు చేసి వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఆపన్న హస్తంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రా రెడ్డి, మాజీ ఎంపిపి పోలు సుబ్బా రెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, కౌన్సిలర్ సాదిక్ అలీ, సర్పంచ్ లు వెంకట రమణ నాయక్, దండు నాగభూషన్ రెడ్డి, నాయకులు మానవతా ఎర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి, తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు 9 వేల మాత్రలు పంపిణీ

**పుల్లంపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త**

నులిపురుగుల నివారణపై స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో ఎంపిడి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మనోజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం యేదాదికి 2 సార్లు ఫిబ్రవరి, ఆగస్టు నెలల్లో నులిపురుగులు చంపే ఆలమండ్ జోల్ మాత్రలను విద్యార్థులకు మింగించడం జరుగుతుందన్నారు. రెండో విడతలో ప్రస్తుతం ఆగస్టు 10న పుల్లంపేట మండలంలో 9 వేల మాత్రలను ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు అందరికి పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యంగా 1 నుంచి 2 సంవత్సరాల లోపు విద్యార్థులకు సగం మాత్ర నిలిపి నీళ్లలో కలిపి మింగించాలని, 2 సంవత్సరాలు పైబడి 19 సంవత్సరాల లోపు పిల్లలకు 1 మాత్ర మింగించాలన్నారు. ఈ మాత్రలు మింగడం ద్వారా నులిపురుగులను శాశ్వతంగా చంపివేయవచ్చునన్నారు. ఒక విద్యార్థి మింగకపోయినా విద్యార్థి చేసే మలమూత్ర విసర్జన ద్వారా ఈ యొక్క నులిపురుగులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ఈ నులిపురుగుల వల్ల రక్తహీనతతో చదువుకోలేకపోవడం, భవిష్యత్తులో కాలేయం, మెదడు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును విమర్శించే అర్హత రాచమల్లుకు లేదు

**టిడిపి నాయకులు సీఎం సురేష్‌నాయుడు**



**ప్రొద్దుటూరు ఆగస్టు 5, ప్రభాతవార్త**

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పై విమర్శలు చేసే అర్హత ఎమ్మెల్యే రాచమల్లుకు లేదని టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ పేద ప్రజల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు స్ఫూర్తితో అన్నా క్యాంటీన్ ప్రారంభించి నెల రోజులు విజయవం తంగా పూర్తి అయిందన్నారు. మొదట రెండువేల మందికి భోజన ఏర్పాట్లు చేసినా రోజురోజుకు ప్రజల ఆదరణ పెరగడంతో రెండు మొబైల్ క్యాంటీన్లు నా క్యాంటీన్ల ద్వారా సుమారు నాలుగువేల మందికి ఆకలి తీరుస్తున్నామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ప్రజాదరణతో పాలన కొనసాగించిన నారా చంద్రబాబు పై ఎమ్మెల్యే రాచ మల్లు శివ ప్రసాద్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేయడంపై ఆయన మండిపడ్డారు. చంద్రబాబు నువిమర్శించే స్థాయి రాచ మల్లుకు లేదన్నారు. గతంలో చంద్రబాబు దగ్గర చేతులు కట్టుకొని నిలబడి తెలుగుదేశం పార్టీలో చేరిన సంగతి రాచమల్లుకు గుర్తులేదా అని ప్రశ్నించారు. వైయస్ వివేకా హత్య కేసు పై సిబిఐ విచారణ జరిపించాలని కోరిన వారే తిరిగి సిపిఐ విచారణ అవసరం లేదని టిడిపి నాయకుల పై తప్పుడు కేసులు బనా యించిన చరిత్ర వైసీపీ ది అన్నారు సిబిఐ విచారణలో ఈ హత్యకు ఎవరు పాల్పడినారో స్పష్టంగా చార్జిషీట్లో బహిర్గతం చేశారన్నారు రాజకీయాలలో ప్రజాధరణతో ఉన్నత స్థానాలకు వెళతారని ఎవరిని ఎవరు మోసం చేయరని పేర్కొన్నారు అలాగైతే పెద్దాయన నంద్యాల వరదరాజు రెడ్డి దగ్గర కౌన్సిలర్ గా ఉండి రాచమల్లు పొడిచిన పోటు ఏంటో స్పష్టం చేయాలన్నారు. రాజకీయాలలో వ్యక్తిగత విమర్శలకు తావు లేదన్నారు సేవా కార్యక్రమాలు ఎవరు చేసినా స్వాగతిస్తామన్నారు ముందుగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి బీసీలకు కేటా యిస్తున్నట్లు సీఎం జగన్ ఎమ్మెల్యే రాచమల్లుతో చెప్పినట్లు ప్రచారం జరుగు తోందని కావున ముందు మీ అభ్యర్థిత్వాన్ని కాపాడుకోవాలని ఆయన ఇతవు పలికారు. ప్రజల ఆశీస్సులతో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వ మేనని స్థానిక నాయకుల సహకారంతో ఐదేళ్లపాటు అన్న క్యాంటీన్ కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండుతున్న టమోట కూరగాయాల ధరలు : సిపిఐ



**పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 05ప్రభాతవార్త:**

కూరగాయల రేట్లు నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవలు పాలక ప్రభుత్వాలపై మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ పెరిగే ధరలకు హద్దేలేదని, రాష్ట్ర ప్రభుత్వం నియంత్రించడంలో సిగ్గే లేదన్న విధంగా వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. టమోట రూ.180, పచ్చిమిర్చి 120, ఇతర కూరగాయాలన్ని కూడా 50 రూపాయలకు పైబడే రేట్లు ఉన్నాయని, 40 సంవత్సరాల నుండి ఏ రోజు కూడా ఇంత రేట్లు కూరగాయలు అమ్మలేదన్నారు. కూరగాయలు అమ్మే వ్యాపారస్తులు చాలా బాధపడుతున్నారని, గతంలో 20 బాక్స్‌లు కూరగాయలు అమ్ముతుంటే, ఇప్పుడు నాలుగు బాక్స్‌లు కూరగాయలు అమ్మలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. వెంటనే నిత్యావసర వస్తువులు, కూరగాయాల రేట్ల ధరలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు చెన్నయ్య, ప్రసాద్, శ్రీనివాసులు, విశ్వాసమ్మ, బాలమ్మ, పిడుగు ప్రసాద్, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై వైసిపి రౌడీ మూకల రాళ్ల దాడి హేయమైన చర్య

**టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి, ఆగస్టు 05, ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పైన వైసీపీ రౌడీ మూకలు రాళ్ల దాడి చేయడం హేయమైన చర్య అని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల విధ్వంస పోరుబాట పరిశీలనలో బాగంగా శుక్రవారం టిడిపి అధినేత చంద్రబాబు అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్న సందర్భంగా చంద్రబాబు పైన వైసీపీ రౌడీ మూకలు రాళ్ల దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుండడంతో పాటు చంద్రబాబు నాయుడు రోడ్ షోలకు అశేష జనవాహని హాజరవుతుండడంతో భరించలేని వైసిపి నేతలు భౌతిక దాడులకు పాల్పడుతూ టిడిపి నేతలను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసేందుకు ప్రయత్నిస్తుండడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో వైసిపి నేతలు చేస్తున్న అరాచకాలను రాష్ట్ర ప్రజలకు గమనిస్తున్నారని,రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు రోడ్ షోపై వైసీపీ మూకలు చేపట్టిన దాడికి బాధ్యులైన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# జిల్లెళ్లలో గడప గడపకు



**దువ్వూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జిల్లెళ్ల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అలాగే సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏ కుటుంబానికి ఎంత మేరకు లబ్ధి చేకూరిందో వివరించారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలన్నారు. అక్కడికక్కడే కొన్ని సమస్యలు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఎంపీటీసీ ఏరువ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారి, వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, ఏఈ సుబ్రమణ్యంలు పాల్గొన్నారు.

# వరదరాజస్వామి గుడికి ముక్కా రూపానందరెడ్డి విరాళం



**చిట్వేలి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

చిట్వేలి పరిధిలోని పాతచిట్వేలి గ్రామంలో మట్లిరాజు కాలంలో నిర్మితమై విరాజిల్లిన శ్రీ వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులకు ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కా చారిటబుల్‌ట్రస్టు అధినేత ముక్కా రూపానందరెడ్డి శనివారం 3.50 లక్షల నగదును ఆలయ కమిటి సభ్యులకు అందించారు. ఆలయానికి పూర్వవైభవాన్ని తేవడంలో నేను భాగస్వామిని అయినందుకు భగవంతుడు తనకు ఇచ్చిన వరంగా భావిస్తున్నానని ముక్కా రూపానందరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. తన సేవా కార్యక్రమాలను, ఉదారతను అడిగిన తక్షణమే సాయం చేసే గుణాన్ని పలువురు ప్రశంసించారు. స్థానిక నాయకులు, గ్రామస్థులు రూపానందరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తిరుపాల్, ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ అరవ శ్రీధర్, కరిముల్లా, స్థానిక గ్రామ ప్రజలు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రూ.5లక్షలతో ప్రధాన రహదారికి మరమ్మతు పనులు

**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు శివాలయం వద్ద రంగ నాయకులపేట సమీపంలో దాదాపు 5 లక్షల రూపాయలతో సిమెంటు పనులను చేపట్టినట్లు ఉపసర్పంచ్ తోట శివసాయి తెలిపారు. గత కొంతకాలంగా ఈ ప్రధాన రహ దారిలో పెచ్చులు ఊడిపోయి వాహనదారులకు పలు ప్రమాదాలు జరుగుతున్న సందర్భాన్ని గమనించిన ఉపసర్పంచ్ తోట శివసాయి గ్రామ పంచాయతి నిధుల ద్వారా రోడ్డు పనులను చేపట్టారు. రాత్రి 10 గంటల సమయంలో ప్రధాన రహదారిలో సిమెంటు పనుల ను చేపట్టారు. జాతీయ రహదారి కావున నిధులు ఆలస్యం కావడంతో ఎట్టకేలకు గ్రామ పంచాయతి నిధుల ద్వారా ఈ పనులను చేపట్టి వాహనదారులకు ఇబ్బం దులు లేకుండా చేసిన ఉపసర్పంచ్ తోట శివసాయిని పట్టణవాసులు అభినంద నలను, హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివయ్య, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార భద్రతలో ప్రభుత్వం మరో ముందడుగు

**ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు**

**చిట్వేలి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



గర్భవతులు, బాలింతలకు ఆహార భద్రత కల్పిస్తూ 11 రకాల పౌష్టికాహార పదార్థాలతో కూడిన వైఎస్ఆర్ టెక్‌హోం రేషన్ కిట్‌లను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఐసిడిఎస్ చిట్వేలి ప్రాజెక్టు సిడిపిఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఎం.గొల్లపల్లె దళితవాడలో శనివారం వైఎస్ఆర్ టెక్‌హోం కిట్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ గతంలో స్పాట్ ఫీడింగ్ ద్వారా అంగన్వాడి సెంటర్‌కు వచ్చి తినడానికి బాలింతలు, గర్భవతులు ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం ఇబ్బందులను అధిగమించామని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఐదు మంది గర్భిణులకు సీమంతం, ఇద్దరు పిల్లలకు అన్నప్రాసలను ఎమ్మెల్యే కొరముట్ల చేతుత మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వి మోహన్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి, సుధాకర్‌రాజు, రమణారెడ్డి, నాగభూషణంరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ఐసిడిఎస్ గ్రేడ్–2 సూపర్‌వైజర్ సురేఖరాణి, అంగన్వాడి కార్యకర్త సులోచన, సుధారాణి, మస్తానమ్మ, దేవమ్మ,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు